3వ పాఠం

అక్టోబరు 10-16

# పాత నిబంధన ప్రవక్తలు

సబ్బాతు మధ్యాహ్నము

అక్టోబరు 10

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : యాకోబు 5:17,18; 1రాజులు 19:1-16; 1రాజులు 22:1-14; నిర్గమ 15:20; 2రాజులు 22:11-14; యిర్మియా 14:1-15.**

**కంఠతవచనం : "అంతట వారు ఉదయమునే లేచి తెకోవ అరణ్యమునకు పోయిరి. వారు పోవుచుండగా యెహోషాపాతు నిలువబడి యూదా వారలారా, యెరూషలేము కాపురస్తులారా, నా మాట వినుడి. మీ దేవుడైన యెహోవాను నమ్ముకొనుడి. అప్పుడు మీరు స్థిపరచబడుదురు. ఆయన ప్రవక్తలను నమ్ముకొనుడి. అప్పుడు మీరు కృత్ణార్థులగుదురు" (2దినవృత్తాంతములు 20:20).**

గ్లోబల్ పొజిషినింగ్‌ని స్టమ్ (జిపిన్) అనే సాంకేతిక విధానము ద్వారా మనము ప్రయాణించేటపుడు ఎక్కడున్నాము? ఎక్కడికి వెళ్ళుచున్నాము. మార్గమధ్యమున ఎదురయ్యే ప్రమాదకర విషయాలను, హెచ్చరికలను ఇస్తూ ఉంటుంది. పరలోకమునకు ప్రయాణము చేయుచున్న ఆధ్యాత్మిక ప్రయాణికులకు కూడా మార్గదర్శకత్వము అవసరము. భవిష్యత్తులో "పరలోక పొజిషినింగ్ సిస్టమ్" అవసరమైయున్నది. పూర్వకాలములో ఈ పనిని దేవుడు పాత నిబంధన ప్రవక్తల పరిచర్య ద్వారా నిర్వహించాడు. వారి వర్తమానాల ద్వారా, సలహాలిచ్చుట ద్వారా, ప్రవచించుట ద్వారా కవిత్వము కీర్తనల ద్వారా సుమారు 12 మంది ప్రవక్తలు ప్రజలకు దేవుని వర్తమానము అందించారు.

ఈ వారం పాతనిబంధన ప్రవక్తల వివరాలను పరిశీలించుట ద్వారా "ప్రవచించు కృపావరము"ను గూర్చి ఇందులో కొందరు ప్రవక్తలు ఏవిధముగా ప్రజలకు స్పష్టపరిచారో మనము అర్థము చేసుకొనవచ్చు.

ఈ విషయాలను పరిశీలించగా ప్రవక్తలు మనలాంటి మనుష్యులే, మానవులుగా వారు కూడా బలహీనులే. వారికి భయములు, కోపము మరియు నిరుత్సాహము ఉంటుంది. వారి జీవితములు అంత సాఫీగా సాగిపోయేవికావు. ఎన్నో సవాళ్ళు శ్రమలు ఎదుర్కొనాలి. మనకు ఉన్నట్లే ఇవన్నియు వారిని వెంటాడినవి.

ప్రత్యేకముగా పిలువబడిన దేవుని సేవకులను చూచుట ద్వారా మనము వారి నుండి ఏమి నేర్చుకొనగలము?

– అక్టోబరు 17, సబ్బాతు దినమున ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతుబడి పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుదము.

ఆదివారం అక్టోబరు 11

## ప్రవక్తల యొక్క మానవత్వము

గత వారము మనము చదివినట్లుగా విపరీతమైన వ్యతిరేకత ఉన్నను ప్రవక్తయైన ఏలియాను చాలా బలముగా ఇశ్రాయేలు మధ్య దేవుడు ఉపయోగించుకొనెను. దేవుడతని పరిచర్య ద్వారా సాధించినది అపారమైనది. అయినప్పటికిని ఏమిటి?

**యాకోబు 5:17,18లో ప్రవక్తయైన ఏలియాను గూర్చి యాకోబు ఏవిధముగా స్పందించెనో వివరించుము. మనలాటి స్వభావము కలిగినవాడు ఏలియా అని పలుకుటలో యాకోబు యొక్క అర్థము ఏమిటి?**

కర్మెలు పర్వతము మీద ఏలియాకు ఆశ్చర్యకరమైన విజయము లభించెను (1రాజులు 18) అతని ద్వారా దేవుడు చాలా బలమైన రీతిలో పనిచేసెను. అక్కడ పాతనిబంధన చరిత్రలో వివరించబడిన ఆశ్చర్యకరమైన అద్భుత కార్యములు అక్కడ సంభవించినవి. ఏలియా యొక్క స్వంత మాటల శబ్దముతోనే అగ్ని అక్షరాలా పరలోకమునుండి భూమి మీదికి దిగి వచ్చెను (1రాజులు 18:38) ఆవిధంగా సంభవించిన వింతైన సంఘటన తరువాత ఆ దేవుని మనుష్యుడు చాలా సంతోషంగా ఉండి ఉంటాడని మీరు తలంచియుండవచ్చును.

**1రాజులు 19:1-16 చదువుడి. దేవుని ప్రవక్త యొక్క భావావేశము ఏవిధముగా ఉన్నదని ఇక్కడ మనకు తెలియజేయుచున్నది.**

తాను ఒక దిన ప్రయాణము అరణ్యములోనికి పోయి ఒక బదిరీ వృక్షము క్రింద కూర్చుండి మరణాపేక్ష గలవాడై యెహోవా నా పితరుల కంటె నేను ఎక్కువ వాడను కాను. ఇంత మట్టుకు చాలును. నా ప్రాణము తీసుకొనుము అని ప్రార్థన చేసెను (1రాజులు 19:4). ఏదో ఒకవిధమైన ఆందోళనతో అతడు బాధపడుచున్నట్లు వినిపించుచున్నది. ఎందువలన? కర్మెలు పర్వతముమీద సంభవించిన కార్యము మామూలు విషయముకాదు. అయినప్పటికి దానికిమించిన కార్యము వేరొకటి అతనిని బాధ పెట్టుచున్నది.

దీనికి జవాబుగా అతని మాటలలోనే మనము కనుగొనవచ్చును. అతడు - ఇశ్రాయేలు వారు నీ నిందను త్రోసివేసి నీ బలిపీఠములను పడగొట్టి నీ ప్రవక్తలను ఖడ్గముచేత హతము చేసిరి. సైన్యములకు అధిపతియు దేవుడునగు యెహోవా కొరకు మహా రోషముగలవాడనై నేను ఒకడను మాత్రమే మిగిలియుండగా వారు నా ప్రాణమును కూడ తీసివేయుటకై చూచుచున్నారని మనవి చేసెను (1రాజులు 19:10). దీని ప్రకారము ఏలియా తన పరిచర్యలో అపజయము చెందినట్లు నమ్ముట వలన ఇవన్నియు జరుగుచున్నవని దుఃఖించెను. మతభ్రష్టత్వము ఇంకను ఇశ్రాయేలీయుల మధ్య ఉన్నది. ఆ విషయముతో

తాను ఎంత కృషి చేసినను ఆయన మాత్రము ఒక్కడిగానే నిలిచి ఉప్పెనను నిలుపుటకు ప్రయత్నించినట్లున్నది. అది అతని పరిచర్యలో సంభవించిన అపజయముగా భావించెను. ఇక్కడ ఏమి సంభవించినను ఒక మానవుని అతని పెళసరితనము అనగా ఒట్టిగానే కుప్పకూలిపోయే బలహీనత కన్పిస్తుంది. వేరేలా చెప్పాలంటే “మనవంటి స్వభావము కలిగినవాడే ఏలియా కూడా” అనేది తెలుసుకో.

**నీ జీవితములో అపజయము పొందితినే అనే భావము సులభంగా ఎందుకు వస్తుంది? నిరుత్సాహ పరిస్థితిలో దేవుని యందు నమ్మకముంచి పనిచేయుటకు ఏ బైబిలు వాగ్ధానాలు నెరవేరుచున్నవని నమ్ముచున్నావు?**

**సోమవారం** **అక్టోబరు 12**

# యదార్ధమైన ప్రవక్తలను గుర్తించుట

ఆదిమ ఇశ్రాయేలు చరిత్రలో అబద్ద ప్రవక్తలున్నట్లు ఆధారములున్నవి. (ద్వితియో 18:20) యదార్ధమైన ప్రవక్తలెవరో తన ప్రజలకు తెలియజేయు నిమిత్తము వారిని విడువక మార్గదర్శనము చేసెడివాడు.

దేవుడు బయలుపరచిన విషయాలను స్వీకరించుటలోను, ఆత్మావేశమును అనుగ్రహించినప్పుడు ఆ వర్తమానములను స్వీకరించిన వారుగా యదార్ధమైన ప్రవక్తలు విశ్వాసముతో చాలా కచ్చితముగా నమ్మకముగా దేవుని వర్తమానములను ఇతరులకు తప్పనిసరిగా అందజేసేవారు. కొన్నిసార్లు అధికారములో ఉన్న ప్రజలకు ఆ వర్తమానాలను అందించుట ద్వారా వారి తిరస్కారమునకు గురై ప్రజాదరణ కోల్పోయేవారు. అయినప్పటికిని ప్రవక్తలు చిత్తశుద్ధితో పనిచేసేవారు.

**1రాజులు 22:1-14 చదువుడి. యదార్ధవంతులు, విశ్వాసులైన ప్రవక్తలు ఏవిధముగా పనిచేసారని ఈ వాక్యములు చెప్పుచున్నవి?**

ఒక ప్రవక్తను గురించి రాజు ఈ విధముగా చెప్పవలసి వస్తే “అందుకు ఇశ్రాయేలు రాజు - ఇమ్లా కుమారుడైన మీకాయా అను ఒకడున్నాడు. అతని ద్వారా మనము యెహోవా యొద్ద విచారణ చేయవచ్చును గాని అతడు నన్ను గూర్చి మేలు ప్రకటింపక కీడే ప్రకటించును గనుక అతనియందు నాకు ద్వేషము కలదని యెహోషాపాతుతో అనగా యెహోషాపాతు -రాజైన మీరు అలాగునవద్దనెను” (1రాజులు 22:8). ఆ రాజును గురించి ఎంతో చెప్పవలసి వస్తుంది. అయితే అంతకుమించి ప్రవక్తను గూర్చి కూడా చెప్పవలసి వస్తుంది. ప్రవక్త సత్యమును మాట్లాడుటకు భయపడని వ్యక్తియైయుండవచ్చును. లేదా అట్లాంటి ప్రవక్త రాజుతో కూడా దేవుని వర్తమానము ఉన్నదున్నట్లు చెప్పగలిగే ధైర్యమున్నవాడై యుండవచ్చును. అనగా రాజుల మన్ననలను పొందాలనే కోరిక లేదని తెలుసుకోవచ్చు.

మీకాయా 400 మంది అబద్ద ప్రవక్తలకు వ్యతిరేకంగా నిలిచి దేవుడిచ్చిన సత్యమును రాజుకు చెప్పెను. ఆహాబు ఆయన భార్య యెజెబెలును తృప్తిపర్చుటకు దేవుని వర్తమానమునకు వ్యతిరేకముగా అబద్ద ప్రవక్తలు చెప్పుచుండగా మీకాయా దేవుని సత్యమును ఉన్నదున్నట్లు ప్రకటించెను (1రాజులు 22:13,14).

**1 సమూయేలు 9:3-14 చదువుడి. విశ్వాసులైన ప్రవక్తలను గూర్చి ఇతరులు ఏవిధముగా వారిని చూచితిరని ఈ వాక్యాలు చెప్పుచున్నవి?**

బైబిలు కాలములో జీవించిన ప్రవక్తల జీవిత గుణములను గూర్చి అనేక ఉదాహరణలున్నవి. తండ్రియైన కీషు సౌలును తప్పిపోయిన గాడిదలను వెదకమని పంపెను. వెదకుట మానవద్దని సేవకునికి చెప్పెను. ఆ పట్టణములో దైవజనుడున్నాడు (1సమూ 9:6). సౌలును గూర్చి ప్రవక్తకు కొన్ని లక్షణాలున్నాయని తెలుస్తుంది. యదార్థ ప్రవక్తలను దేవుని మనుష్యులుగా గుర్తించేవారు. దేవుని స్వభావాన్ని ప్రవక్తలు ప్రతిబింబించాలి. అందుకే వారిని ఎన్నిక చేయుదురు. అదే సమయములో దేవుని మనుష్యులని పిలిచి నంత మాత్రాన వారెటువంటి పొరపాట్లు లేని మానవులని అర్ధము కాదు.

**ఎక్కువ పేరు మోసిన మనుష్యులలో పొరపాట్లు లేని మనుష్యుడుండుట నీవు ఎరుగుదువా?**

**మంగళవారం** **అక్టోబరు 13**

## ప్రవక్తల యొక్క విధులు

**1సమూయేలు 8:4-22; లేవి 8:10-13 చదువుడి. యాజకులలోను మరియు రాజులతోను ఎట్టి సంబంధముతో ప్రవక్తలు విధులను నిర్వహిస్తారు?**

ప్రవక్తలు ఆనందభరితమైన లేక ప్రీతికరము కాని పరిస్థితులలో కూడా రాజులతో వారి విధులను నిర్వహిస్తారు. ఇశ్రాయేలీయులు వారికి రాజును నియమించమని అడిగిరి (1సమూ 8:4-22) వారు సమూయేలు వద్దకు వచ్చి సకల జనులు మర్యాదచొప్పున మాకు ఒక రాజును నియమింపుము. అతడు మాకు న్యాయము తీర్చును (1సమూ 8:5) ప్రతి తరములోను దేవుని ప్రజలు ప్రమాదపరిస్థితులను ఎదుర్కొనుట విచారమైనప్పటికి, శక్తివంతమైన ఉదాహరణ ఇక్కడ కనిపిస్తుంది. వారి చుట్టూ ఉన్న సకల జనుల వలె ఉండాలనే కోరిక ఈ సందర్భములో ఇశ్రాయేలీయులు చేసిన విన్నపము ఎటువంటి పరిమాణాలకు దారి తీస్తుందో అనే విషయమును గూర్చి ముందుగా దేవుడు తన ప్రవక్త ద్వారా హెచ్చరించినప్పటికి వారు గ్రహించలేకపోయిరి (1సమూ 8:11-18) ప్రవక్త యొద్ద నుండి హెచ్చరికలు వచ్చినప్పటికి వారి కోరికలను ఆధారము చేసుకొని సమూయేలు

ఇశ్రాయేలీయుల యొక్క మొదటి రాజైన సౌలును అభిషేకించెను. అతడు బైబిలు చరిత్రలో రాజైన సౌలుగా పిలువబడెను.

పాతనిబంధన గ్రంథములైన 1,2 రాజులు 1,2 దినవృత్తాంతములో ఇశ్రాయేలు యూదయ రాజులు పరిపాలించిన విధానము మొదలగు విషయాలు వ్రాయబడినవి. పవిత్ర చరిత్ర దేవుని దృష్టిలో మేలుకరముగా పరిపాలన చేసిన రాజుల సంఖ్య కన్నా దుర్మార్గ పరిపాలన చేసిన రాజుల సంఖ్య అధికము. అవిశ్వాసులైన రాజులను తిరిగి దేవుని ధర్మశాస్త్రమునకు విధేయులైన రాజులుగా త్రిప్పుటయే ప్రవక్తల యొక్క విధులలో ఒకటి. దాని ఫలితముగా ఆ ప్రవక్తలు అవిశ్వాసులైన రాజుల యొద్ద నుండి ప్రాణాపాయకరమైన బెదిరింపులను ఎదుర్కొనిరి. కొంత మంది ప్రవక్తలను దుర్మార్గులైన రాజులు చంపేసారు. వారు దేవుని ప్రజలను ఆయన నుండి దూరముగా తీసుకొని పోయిరి (1రాజులు 18:4-19; 2దినవృ 24:20-22).

ప్రవక్తలు యాజకులతో కూడా పనిచేశారు. దేవుని ప్రవక్తయైన మోషే అహరోనులు, అహరోను కుమారులను ఇశ్రాయేలీయుల మొదటి యాజకులుగా అభిషేకించెను (లేవి 8:10-13) కొన్ని సందర్భాలలో యాజకులు ప్రవక్తలద్వారా దేవుని గద్దింపును స్వీకరించెడివారు (హోషేయ 6:9; మలాకీ 2:1-3) బాగా మనసుకు తట్టుకొనే ఒక ఉదాహరణ ఏలీ యొక్క మొత్తము కుటుంబము గురించి చూస్తాము. వారు చేసిన అవినీతికరమైన క్రియలనుబట్టి వారిని దేవుడు గద్దించెను (1సమూ 2:27-36) కొన్ని ప్రత్యేక హక్కులను అనుభవించిన వారు చేసిన ఘోరమైన అవినీతికి వ్యతిరేకముగా చాలా తీవ్రముగా మందలించబడిరి.

ప్రజలకు ప్రవక్తలు బోధకులుగా ఉన్నారు. (2దినవృ 34) వారు దేశమునకును రాజులకును యాజకులకును దేవుని వర్తమానములను అందించే వారు (యిర్మియా 5:31; యెహెజ్కేలు 22:26) చుట్టు ప్రక్కలున్న దేశములతో కూడా ప్రవక్తలు మాట్లాడేవారు. దేవుని ప్రణాళికలను వివరించేవారు. ఇది పాతనిబంధనలో చాలాసార్లు కనిపించేది (యెషయా 60:1-3; యెషయా 62:1,2) దేవుడు ప్రజలకు ఇచ్చిన వర్తమానాలను నమ్మకముగా ప్రజలకందించుటే గాక, వర్తమానాలు భద్రపరచేవారు. (2దిన 13:22) ప్రవక్తలు మానవులైన ప్రార్థనాపరులు, ప్రజలకు సేవలు చేసే వారు. (యిర్మియా 42:4; 2రాజులు 22:15-17).

**ప్రభువుతో మీ విశ్వాసయాత్ర ప్రారంభించినప్పటి నుండి నీ వ్యక్తిగత జ్ఞాపిక చిహ్నములలో కొన్ని ఏమిటి? జ్ఞాపకముంచుకొనుటకు ఆయన మనకేమి చేసెను?**

బుధవారం అక్టోబరు 14

## ప్రవక్తలైన స్త్రీలు

**నిర్గమ 15:20; న్యాయాధి 4:4; 2రాజులు 22:14 మరియు నెహెమ్యా 6:14; ప్రవక్తల యొక్క పాత్రను గురించి ఈ వాక్యములు ఏమి బోధిస్తున్నవి?**

........................................................................................................

దేవుడు స్త్రీలను ప్రవక్తలుగా పిలిచిన సందర్భాలు పరిశుద్ధ లేఖనములలో అనేకములున్నవి. (హీబ్రూ పదమైన నవియాహ్ (నిర్గమ 15:20)ను ఉపయోగించుటను చూడుడి) మరియు గ్రీకు పదము (ప్రొఫటిస్ లూకా 2:36) కూడా చూడుడి. మీకా 6:4లో ప్రజల యొద్దకు పంపబడిన మోషే మరియు అహరోనులతో పాటు మిర్యామును కూడా పంపినట్లు ఆ జాబితాలో కనిపిస్తున్నది. మిరియామును ప్రవక్త్రియని పిలువబడెను. ఆమె తంబుర చేత పట్టుకొని ఇశ్రాయేలీయులు ఎఱ్ఱ సముద్రమును దాటి వెళ్ళినపుడు విజయగీతమును పాడెను. (నిర్గమ 15:20,21) అయితే ఈ ప్రవక్తి ఆమె పురుష ప్రవక్తల వలెనె పొరపాట్లు చేసినదే. మోషే మరియు ఇథియోపియాకు చెందిన ఆయన భార్య యెడల దురుసుగా ప్రవర్తించినందుకు ఆమె శిక్షింపబడినది (సంఖ్యా 12:1-10).

దెబోరా యొక్క చరిత్రలో కూడా మరొక స్త్రీ ప్రవక్త్రినిగా పనిచేయడం చూస్తున్నాము. ఆమె ఇశ్రాయేలులో న్యాయాధిపతిగా సేవ చేసినది (న్యాయాధి 4:1-4).

నిజానికి దెబోరా విషయములో (న్యాయాధి 4:4) దేవుని యొద్ద నుండి వర్తమానము ఆమెకు బయలుపర్చబడినట్లు (న్యాయాధి 4:4-9, 14-22). స్పష్టమైన రుజువులున్నవి. ఆమె పాడిన విజయ గీతము (న్యాయాధి 5:2-31) ఆనాటి చరిత్రలో దేవుని యొక్క మధ్య వర్తిత్వము తన ప్రజల పక్షమున ఉన్నదనే వేదాంతపరమైన ప్రాధాన్యతను సూచించుచున్నది.

**2రాజులు 22:11-14 చదువుడి. రాజైన యోషియా యొక్క మనుష్యులు హుల్దా యొద్దకు ఎందుకు వెళ్ళిరి. దీనిని బట్టి ఆ దేశములో ఆమెకున్న ప్రాముఖ్యమైన పాత్రను గూర్చి మనకేమి చెప్పుచున్నది?**

ప్రవక్తియైన హుల్దాను యోషీయా రాజు యొక్క ఉన్నత శ్రేణి సలహాదారులు (2రాజులు 22:14; 2దినవృత్తా 34:22) సంప్రదించిన తరువాత వారు ధర్మశాస్త్ర గ్రంథమందు మాటలు చదివి (2రాజులు 22:8) వినిపించిన తరువాత రాజు తన వస్త్రములు చింపుకొనుట (2రాజులు 22:11) జరిగెను. ఈ విషయమును గమనిస్తుంటే అది తీవ్రమైనదే అని రాజు గ్రహించాడు. అందుచేతనే తన మనుష్యులు వెంటనే హుల్దా యొద్దకు వెళ్ళిరి. యూదా మీదికి రాబోయే శిక్ష తీర్పుకు సంబంధించిన వర్తమానము దేవుని యొద్ద నుండి హుల్దాకు వచ్చియున్నది. అయితే హుల్దా యొక్క ప్రవచనమునకు సంబంధించిన దిద్దుబాటు చర్యలను

యోషియా తీసుకొనుట ద్వారా దేవుని యొక్క తీర్పునకు సంబంధించిన ఫలితము దేవుని ప్రజల మీదికి రాకుండా నిలిచెను.

**పురుష ప్రవక్తలు, స్త్రీ ప్రవక్తలు దేవుని చేత పిలువబడిన వారైనను వారు కూడా పాపులే. వారికి కూడా దేవుని కృప అవసరమే. వారి వృత్తాంతముల నుండి ఏ రకమైన నిరీక్షణ మీరు పొందెదరు?**

**గురువారం** **అక్టోబరు 15**

## అబద్ధ ప్రవక్తలు

దేవుడు ఏమి చేసినను సాతానుడు దానికి నకిలీలను సిద్ధము చేస్తాడు. ప్రవక్తల విషయములో కూడా ఆవిధముగానే చేసెను. ఇశ్రాయేలీయులు యదార్థమైన మరియు అబద్ధ ప్రవక్తలను ఎదుర్కొన్నారు. వారిరువురి మధ్య ఉన్న వ్యతిరేకములను కనుగొనుటయే ప్రధానాంశముగా మారినది.

**యిర్మియా 14:1-15 చదువుడి. ఇక్కడ ఏమి సంభవించుచున్నది? ఆయన నామములో అబద్ధ ప్రవక్తలు మాట్లాడుచుండగ ప్రభువు ఏవిధముగా వారిని చూచెను?**

..............................................................................................

యిర్మియా 14లో యూదాను ఉద్దేశించి దేవుడు ఒక తీర్పు వర్తమానమును యిర్మియాకు ఇచ్చెను. ఒక ఖడ్గము లేక యుద్ధము, కరవు మరియు తెగులు వంటి ప్రమాదకరమైన విషయాలు యూదాకు సంభవింపబోవుచున్నవని ఒక తీర్పును దేవుడు ప్రకటించెను. యిర్మియా ప్రకటించిన ఈ దేవుని వర్తమానమును అబద్ధ ప్రవక్తలు ఖండించి వక్రీకరించి చెప్పిరి.

“యెహోవా నాతో ఇట్లనెను. ప్రవక్తలు నా నామమును బట్టి అబద్ధములు ప్రకటించుచున్నారు. నేను వారిని పంపలేదు. వారికి ఆజ్ఞ ఇయ్యలేదు. వారితో మాట్లాడలేదు. వారు అసత్య దర్శనమును, శకునమును, మాయ తంత్రమును, తమ హృదయమున పుట్టిన వంచనను ప్రకటనయు చేయుచున్నారు” (యిర్మియా 14:14) అని యిర్మియా స్పష్టమైన మాటలతో వివరించెను.

అబద్ధ ప్రవక్తలు అబద్ధ దేవదూతలను పూజిస్తారు కాబట్టి (యిర్మియా 23:13,14) వారెల్లపుడు అబద్ధాలనే ప్రవచన వాక్యాలుగా ప్రకటిస్తారు “నేను వారిని పంపలేదు. వారికి ఆజ్ఞ ఇయ్యలేదు. వారితో మాట్లడలేదు'' (యిర్మియా 14:14) అని దేవుడు హెచ్చరించుచున్నాడు. వారు హృదయకాపట్యమును బట్టి అబద్ధములు ప్రకటించు ప్రవక్తలు (యిర్మియా 23:26). ఇశ్రాయేలీయుల నిజ ప్రవక్తలకు విరోధముగా వారి మనస్సుకు

వచ్చినట్లు ప్రవచించుచున్నారు. (యెహెజ్కేలు 13:2) అని దేవుడు యెహెజ్కేలుకు వివరించుచున్నాడు.

అబద్ధ ప్రవక్తలు ఎల్లపుడు ప్రజాదరణగల అభిప్రాయములనే మాట్లాడుదురు. (1రాజులు 22లో) ఇదే సంభవించినది. 400 మంది ప్రవక్తలు రాజైన ఆహాబు పిలువగా ఒక చోట సమావేశమయ్యారు (1రాజులు 22:6) ఆ 400 మంది ఏక స్వరముతో రామోత్గిలాదు మీదికి యుద్ధమునకు పోవుడి అని రాజుకు సెలవిచ్చిరి. అంతట రాజైన ఆహాబు యూదా రాజైన యెహోషాపాతును సంప్రదించగా అతడు యుద్ధమునకు వెళ్లవచ్చునా లేదా అని ప్రవక్తయైన మీకాయాను సంప్రదించమని సలహా ఇచ్చెను. “మీకాయాను పిలువబోయిన దూత ప్రవక్తలు ఏకముగా రాజుతో మంచి మాటలు పలుకుచున్నారు గనుక మీ మాట వారి మాటకు అనుకూలపరచుమని అతనితో అనగా” (1రాజులు 22:13).

అషేరా యొక్క అబద్ధ ప్రవక్తలు అనుభవించిన ఒత్తిడి వంటి ఒత్తిడి మీకాయా కూడా అనుభవించెను. అయితే మీకాయా ప్రజలందరి అభిప్రాయమును అనుసరించక దేవుడతనికి ఏమి చెప్పునో దానికొరకు వేచియుండెను (1రాజు 22:14).

**మీరొక ప్రవక్త అయినను కాని యెడలను సాధారణముగా ప్రజాదరణ గల అభిప్రాయములను అనుసరించుట సులభమే. అయితే ప్రజల సంస్కృతి ఎంత కలుషితమైనదో చూస్తే ప్రజల అభిప్రాయము అనుసరించుట మంచిదికాదు.**

**శుక్రవారం** **అక్టోబరు 16**

## అదనపు అధ్యయనము

## పరిపూర్ణత లేకపోయినను సమ్మతమే

మనము చూచినట్లుగ దేవుని యొక్క వర్తమానికులుగా పనిచేయడమంటే అంత సులభమైన విషయము కాదని పాతనిబంధన ప్రవక్తల ద్వారా స్పష్టమగుచున్నది. ఎలెన్ జి వైట్ కూడా అటువంటి ఆతృతతోనే ఎదుర్కొన్నది. ఆ విషయములో బైబిలు సంబంధించిన ప్రవక్తలకు ఆమెకు ఎటువంటి తేడాలేదు. గత శుక్రవారము మనము నేర్చుకున్న ప్రకారము ఆమె అప్పటికి యవనస్తురాలు. బిడియము ఎక్కువ మరియు ఆమె దేవుని పిలుపు అందుకునేసరికి ఆమె ఆరోగ్యము కూడా అంతంతమాత్రముగానే ఉన్నది. ఆమెను దేవుడు పిలుచుచున్నాడని ఆమెకు కలిగిన రెండవ దర్శనము ధృవీకరించినపుడు ఎలెన్ హార్మన్ దేవుని యొక్క పిలుపునకు సంబంధించి ఆమె భయపడుచున్న స్థితిలో ఉన్నారు. ఆ పరిస్థితుల్లో ఆమె ఈ క్రింది విధంగా వ్రాసింది.

దీనికి ముందు ఒక వారం తరువాత ప్రభువు నాకు వేరొక ఉద్దేశమునిచ్చి నేను ఎదుర్కొనబోవు పరీక్షలను గూర్చి చూపించెను. నేను ముందుకు వెళ్ళి ఇతరులతో

సంభాషించవలసి యున్నది. దేవుడు నాకు ఏమి బయలుపర్చెనో వాటిని నేను వారికి వివరించవలసి యున్నది. ఆ పనిని నేను గొప్ప వ్యతిరేకత ఉన్నపుడు చేయవలెను. నేను గొప్ప ఆత్మసంబంధమైన వేదన మరియు బాధ అనుభవించవలసియున్నది.

ఈ దర్శనము నన్ను ఆందోళనకు గురి చేసెను. నా ఆరోగ్యము క్షీణించినది. అప్పటికి కేవలం 17 సం॥ వయసు. నా మీద మోపిన భారమును వేరే వారి మీద వేయుమని చాలా చిత్తశుద్ధితో ప్రార్థించితిని. అయితే నాకు వచ్చిన వెలుగు ఏమిటంటే "నేను నీకు ఏమి బయలుపరచితినో దానిని ఇతరులకు తెలియజేయుమని" జవాబు వచ్చెను. ఈ లోకములోనికి అడుగు పెట్టుటకు తీర్మానించుకొన లేకపోవుచున్నాను. స్వాభావికముగా నీ మీద నాకు చాలా తక్కువ నమ్మకముంది. ఆశతో సమాధివైపు చూస్తున్నాను. నేను భరించవలసిన బాధ్యతలకు బదులు మరణము నాకు మంచిదేమో అనిపించినది– ఆత్మీయ వరములు, సంపుటి 2 పుటలు 35, 36.

మీకొక విషయము తెలుసా? ఎలెన్ హర్‌మోన్‌కు వచ్చిన దేవుని పిలుపును అంగీకరించుటకంటే మరణించుట మేలని అనుకున్నా ఎంతో సమయము ప్రార్థనలో గడుపుట వలన, తోటి విశ్వాసుల ప్రోత్సాహమును బట్టి ఆమె ఒప్పుకొని శేష జీవితమంతా పిలుపుకు సమర్పించుకొనెను –ఆత్మీయ వరాలు సంపుటి పుట 38.

తుదకు ఎడ్వంటిస్టు సంఘమునకు భవిష్యత్తులో కూడా పలుకుబడి గల స్వరము కాబోవుచున్నది. ఆమె ఒక మానవురాలే. జీవితంలో పొరపాట్లు, శోధనలు సవాళ్ళు, పోరాటములు ఉన్నవి. అయితే ఆమె యొక్క మానవత్వము నుండి గొప్ప పాఠమును నేర్చుకొనగలము. ఎవరైతే ఆయనకు పరిచర్య చేయాలని కోరుకుంటారో అట్టి ప్రజలను దేవుడు ఎన్నిక చేసుకుంటాడు.

పరిశుద్ధాత్మ వలన వైట్ ప్రవచించే పరిచర్య విశ్వాసులను ప్రోత్సహించి బైబిలు సత్యమునకు కలుపుతుంది. 1860 నాటికి రెక్కలు మొలిచిన పక్షివలె ఉన్న ఎడ్వంటిస్టు శాఖలో ఆమె ముఖ్యపాత్ర పోషించెను. లోకానికి త్రిదూత వర్తమానము ప్రకటించుటలో ప్రధాన పాత్ర పోషించి 1863 నాటికి క్రమపర్చబడిన సంఘముగా తీర్చిదిద్దెను. తరువాత దశాబ్దాలలో ఆరోగ్య సేవ, విద్యా విధానమునకు ఆమె సేవలు దోహదపడినవి. అన్నిటికన్నా ముఖ్యముగా ఆమె రచనలు సుమారు 100,000 పుటలు నేడు ప్రపంచ వ్యాప్తముగా మాట్లాడుచున్నవి. ఎలెన్ జి వైట్, రచనలు నిజముగానే ఆత్మ ప్రబోధించినవే.

❄✶❄